శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## హనుమంత వాహనంపై దర్శనమిచ్చిన లక్ష్మీనరసింహస్వామి



**నెల్లూరు రూరల్, మే 21, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన నెల్లూరు రూరల్ మండలం నరసిం హ స్వామి దేవస్థానం నందు సోమవారం చప్పర ఉత్సవం గిరి ప్రదక్షిణ కార్యక్రమాలు ప్రధాన అర్చకులు భాస్కరాచార్యులు ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య వైభవంగా జరిగాయి. ఉభయ కర్తలుగా నెల్లూరు వాస్తవ్యులు శ్రీ పసుమర్తి శ్రీరాములు శెట్టి, పద్మ వ్యవహరించగా, అనంతరం స్వామి వారు హనుమంత వాహనంపై తప్పెట్లు, మంగళవాయిద్యం, బాణాసంచాల మధ్య భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉభయకర్తలుగా ములుమూడి వాస్తవ్యులు కరాదు రాధారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు కాకాణి దశరథ రామిరెడ్డి వ్యవహరించగా, పై పూజా కార్యక్రమాల్లో ఆలయ కార్యనిర్వాహణాధికారి వి.గిరికృష్ణ, అర్చక సిబ్బంది,దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు. విఘ్నేశ్వర నృత్య నికేతన్ వారి నృత్య ప్రదర్శన, గుర్రం జాషువా కళా నిలయం వారి సత్య హరి శ్చంద్ర అడవి శీను,శ్రీ చెన్నకేశవ నాట్య మండలి వారి సత్యహరిశ్చంద్ర కాటి శీను, శ్రీ దుర్గా నాట్య మండలి వారి శ్రీ కృష్ణార్జున యుద్ధంలో యుద్ధ ఘట్టం భక్తులను అలరించాయి.

## కోనలో సరస్వతీ అలంకారంలో హంసవాహనంపై పెనుశిల లక్ష్మీనృసింహుడు



**పెంచలకోన(రాపూరు),మే21ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారికి నిర్వహిస్తున్న వార్షికబ్రహ్మోత్సవాలలో రెండవ రోజైన మంగళవారం స్వామి వారు సరస్వతి అలంకారంలో హంస వాహనంపై భక్తులకుదర్శనమిచ్చారు. ఇందులో బాగంగా ఉదయం 5 గంటలకు శ్రీవార్లకు పూలంగి సేవ నిర్వహించారు. అనంతరం ఉదయం 8 గంటలకు స్వామి వారు సరస్వతీ అలంకారంలో హంస వాహనపై కొలువుతీరారు.మంగళవాయిద్యాలు,భాజా,భజంత్రీలు,గిరిజన వాయిద్యాల నడుమ స్వామి వారికి హంస వాహనోత్సవం కోనలోని మాఢవీధులలో వైభవంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.భక్తులకు కావలసిన దర్శన,బోజన,వసతి,మంచినీటి సౌకర్యాలను ఆలయ ఉప కమిషనర్ కె. విజయ సాగర్ బాబు,చెంగాళమ్మ దేవస్థానం ఎసి డబ్బుగుంట వెంకటేశ్వర్లు, దేవస్థానం ఎఇ వినోద్, ఆలయ సీనియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ,నరసింహ, ఇతర సిబ్బంది పర్యవేక్షించగా స్వామి వారి పూజా కార్యక్రమాలను ఆలయప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి,వినోద్ స్వామి, నాగరాజ స్వామి తదితరులు వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు.

## ప్రవర్తన నియమావళి ఉల్లంఘన జరగకుండా చూడాలి



**నెల్లూరు అర్బన్, మే 21, ప్రభాతవార్త** జిల్లాలో ఎన్నికల తరువాత రాజకీయ ఘర్షణలు, అల్లర్లు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. హరినారాయణన్ రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక తిక్కన ప్రాంగణంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల నోడల్ ఆఫీసర్లతో ఎన్నికల ప్రవర్తన నియమావళి, కౌంటింగ్ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు రాబోయే 13 రోజులు అప్రమత్తంగా ఉండి ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో ఎన్నికల తర్వాత క్షేత్రస్థాయిలో ఘర్షణలు జరగకుండా ప్రశాంత వాతావరణం కల్పించాలన్నారు. జిల్లాలో ఎన్నికలు పూర్తయ్యేంత వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని రిటర్నింగ్ అధికారులు తూచా తప్పకుండా అమలు చేయాలన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు స్టాటిక్ సర్వైలెన్స్, ఎఫ్ఎస్ టీములు పనిచేయాలన్నారు. ఎన్నికల సంఘం ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఎత్తివేసినట్లు ప్రకటించే వరకు కూడా అధికారులందరూ గమనిస్తూ ఉండాలన్నారు. జిల్లాలో మండలాలకు నియమించిన నోడల్ అధికారులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని పరిశీ లిం చాలన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని రిటర్నింగ్ అధికారులు నోడల్ ఆఫీసర్లు పరిశీ లించారు. జిల్లాలో క్షేత్రస్థాయిలో రాజకీయ ఘర్షణలు జరగకుండా కిందిస్థాయి సిబ్బందితో సమాచారం తెప్పించుకుని అప్రమత్తంగా ఉండాలన్నారు. రాజకీయ ఘర్షణలపై ఎన్నికల సంఘం సీరియస్‌గా ఉంద న్నారు. మండల స్థాయిలో తహశీల్దార్లు, పోలీసు అధికారులు సంయుక్తంగా వెళ్లి గ్రామాల్లో పర్యటిం చాలన్నారు. జిల్లాలో ఎన్నికలపై ఫిర్యాదులు వస్తున్నాయని ప్రతి ఫిర్యాదును పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రిటర్నిటంగ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఉన్న ఎన్నికల స్ట్రాంగ్ రూములను వద్దకు రిటర్నింగ్ అధికారులు ప్రతిరోజు సందర్శించాలన్నారు. జూన్ 4న ఎన్నికల కౌంటింగ్ జరుగుతున్నందున కౌటింగ్ కేంద్రాలలో అవసరమైన సౌకర్యాలు కల్పించాలని రిటర్నింగ్ అధికారులు ఆదేశించారు. కౌంటింగ్ నిర్వహించడానికి అవసరమైన సిబ్బందిని కేటాయించాలని అధికారులను సూచించారు. కౌంటింగ్‌కు నియమించిన సిబ్బందికి త్వరలో శిక్షణ ఇస్తామని కలెక్టర్ చెప్పారు. మండు వేసవిలో కూడా ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించినందుకు ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా అదనపు ఎస్పి సౌజన్య, కోవూరు రిటర్నింగ్ అధికారి సేధు మాధవన్,నెల్లూరు సిటీ రిటర్నింగ్ అధికారి అధికారి వికాస్, కందుకూరు రిటర్నింగ్ జి. విద్యాధరి, కావలి రిటర్నింగ్ అధికారి కె. మధులత, సర్వేపల్లి రిటర్నింగ్ అధికారి బి. చిన్న ఓబులేష్, ఉదయగిరి రిటర్నింగ్ అధికారి ప్రేమ్ కుమార్; నోడల్ ఆఫీసర్లు టి. బాపిరెడ్డి, ఎస్. రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జొన్నవాడ కామాక్షితాయి బ్రహ్మోత్సవ కరపత్రాలు విడుదల



**బుచ్చి మే 21 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి బ్రహ్మోత్సవాలకు సంబందించి సమన్వయక కమీటి సమావేశం ఆర్‌డిఒ మలోల నేతృత్వంలో నిర్వహించారు. సహాయ కమీషనర్,కార్యనిర్వహణాధికారి వి.గిరికృష్ణా వివిధ శాఖల అధికారులతో సమన్వయకమీటి సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా బ్రహ్మోత్సవ గోడపత్రిక కరపత్రాలు ఆవిష్కరించారు.భక్తుల సౌకర్యార్థం వివిధ ఏర్పాట్లు పై చర్చించారు. పోలీస్ బందోబస్తు,వైద్యసేవలు, విద్యు త్ సరఫరా నిరంతరంగా ఉండే విదంగా చర్యలు తీసుకోవాలని ఆర్‌డిఒ సూచించారు.భక్తులకు ఎలాం టి ఇబ్బందులు కలగకుండా అధికారులు పూర్తి స్దాయిలో వ్యవహారించాలని అన్నారు.ఈ సమావేశం లో జిల్దా దేవాదాయశాఖ అధికారి జంజంనం శ్రీనివాస్, పోలీస్,రెవిన్యూ,విద్యుత్‌శాఖ, ఇరిగేషన్, ఎక్సైజ్ పలుశాఖల అదికారులు పాల్గోన్నారు. ఈనెల 28 నుండి ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు జూన్ నెల 7 వ తేది వరకు జరగనున్నట్లు అధికారులు తెలిపారు.

## నేడు రాపూరులో శ్రీ లలితాంభికా దేవికి లక్ష మల్లెల పూజ

**రాపూరు,మే21ప్రభాతవార్త** వైశాఖ పౌర్ణమి సందర్భంగా బుదవారం రాపూరులోని శివాలయంలో శ్రీ లలితాంభికా దేవికి సామూహికలక్ష మల్లెల పూజా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధానార్చకుడు కారంచేటి రామనాధేశ్వర శర్మతెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ 22వ తేది సాయంత్రం నుండి పౌర్ణమి ఘడియలు ప్రారంభమైతున్నందునశ్రీ లలితాంభికా దేవి అమ్మవారికి సామూహిక లక్ష మల్లెల పూజా కార్యక్రమం సాయంత్రం 5 గంటలకు ఈ పూజ నిర్వహించనున్నట్లు తెలిపారు. మహిళా భక్తులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని పూజలో పాల్గొనాలని కోరారు.పూజకు వచ్చే వారు లక్ష మల్లెపూజా కార్యక్రమం నిమిత్తం మల్లెపూలు తీసుకురావాలని ఆయన కోరారు.

## బిట్రగుంట మీదుగా ప్రయాణించే మెమో రైళ్లు 27 నుంచి రద్దు

**బిట్రగుంట, మే 21 ప్రభాతవార్త** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలో బిట్రగుంట–విజయవాడ, విజయవాడ–బిట్రగుంట మెమో రైళ్లు ఈ నెల 27 నుండి జూన్ 23వ తేది వరకు, బిట్రగుంట–చెన్నై సెంట్రల్ మధ్య రాకపోకలు సాగించే మెమో రైళ్లు 27 నుండి 31వ తేది వరకు, అదే విధంగా జూన్ 3 నుండి 7వ తేది వరకు తిరిగి 10 నుండి 14 వరకు, 17 నుంచి 21వ తేది వరకు తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. కాగా సాధారణ, మధ్యతరగతి ప్రయాణికులకు అందుబాటులో వుండే మెమో రైళ్లు తరచూ అభివృద్ధి పనుల పేరుతో రద్దు చేయడం వల్ల తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి.

## తీర ప్రాంతాల్లోని మత్స్యకార గ్రామ పెద్దలు శాంతిభద్రతలకు సహకరించండి



**బిట్రగుంట, మే 21 ప్రభాతవార్త** జిల్లాలోని తీర ప్రాంత గ్రామాల్లోని మత్స్యకార గ్రామ పెద్దలు శాంతిభద్రతలకు సహకరించాలని జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ఆరిఫ్ హాఫీజ్ చెప్పారు. బోగోలు మండలం జువ్వలదిన్నె గ్రామంలో మంగళవారం జిల్లాలోని తీర ప్రాంతాల గ్రామాల్లోని మత్స్యకార గ్రామ పెద్దలతో ఆత్మీయ సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 13వ తేదిన సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు కృషి చేసిన మత్స్యకార గ్రామాల పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. మరో రెండు వారాలలో లెక్కింపు రోజున, లెక్కింపు అనంతరం కూడా మత్స్యకార గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రశాంతతకు భంగం కలగకుండా సహకరించాలని వారిని కోరారు. ఎన్నికల ఫలితాల లెక్కింపు రోజున, ఆ తదుపరి కూడా గ్రామాలలో 144 సెక్షన్ అమలులో వుంటుందన్నారు. స్వల్ప వివాదాలు లాంటి జరిగితే పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయడంతో పాటు ఆ సంఘటనకు సంబంధించిన వారిపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేయాల్సి వుంటుందని దీనివల్ల ఎవరైనా ఉద్యోగాలు పొందాలన్నా, పాస్‌పోర్టు, వీసా పొందాలన్నా అడ్డంకిగా తయారవుతుందన్నారు. ఈ కేసుల వల్ల జీవితాలు సర్వనాశనమైపోతాయని అందుకోసం వివాదాల జోలికి వెళ్ళవద్దని కోరారు. సమస్యలు ఏదైనా ఉత్పన్నమైతే తన దృష్టికి గానీ పోలీస్ అధికారుల దృష్టికి గానీ తీసుకువస్తే పరిష్కరించడం జరుగుతుందన్నారు. జిల్లా పోలీస్ యంత్రాంగం మత్స్యకారులకు ఎల్లవేళలా అందుబాటులో వుంటుందని చెప్పారు. కొద్దిపాటి ఆవేశం గ్రామాలలో వివాదాలకు ఆస్కారాలు అవుతాయని ఎవరు ఎక్కడ తొందరపడవద్దని తమ శాఖకు సహకరించాలని కోరారు. కావలి డిఎస్పీ వెంకట రమణ జిల్లాలోని మత్స్యకార గ్రామ పెద్దలతో వివాదాలకు దూరంగా వుంటామని, అన్నదమ్ముల్లా మైత్రిగా కొనసాగుతామని, పార్టీలకు అతీతంగా సఖ్యతగా వుంటామని ప్రమాణం చేయించారు. ఈ ఆత్మీయ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి లవన్న, కావలి రూరల్ సిఐ నాగభూషణం, బిట్రగుంట ఎస్ఐ భోజ్యా, రెవెన్యూ, పోలీస్ సిబ్బంది, జిల్లాలో వివిధ మండలాలకు చెందిన తీర ప్రాంతాల గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గ్యాంగ్‌స్టర్ గోవర్ధన్ రెడ్డి



**నెల్లూరు, మే 21, ప్రభాతవార్త – వైద్యం** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఒక గ్యాంగ్స్ స్టర్‌గా తయారైయ్యాడని అందులో ఎలాంటి అతిశయోక్తి లేదని తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపించాడు. మంగళవారం నగరంలోని టిడిపి జిల్లా కేంద్ర కార్యాయలంలో సోమిరెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకాణి గోవర్ధన్ రెడ్డి కనుసన్నల్లోనే బెంగళూరు శివారులో రేవ్ పార్టీ జరిగిందన్నారు. గోవర్ధన్ రెడ్డి మాఫియా గ్యాంగే రేవ్ పార్టీకి అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి స్టికర్ ఉన్న కారుతో పాటు ఆయన పాస్ పోర్టు, కొకైన్ తదితర డ్రగ్స్ రేవ్ పార్టీ ప్రదేశంలో దొరికాయ్ అన్నారు. రేవ్ పార్టీ జరిగిన ఫామ్ హౌస్ యజమాని గోపాల్ రెడ్డి మన కాకాణికి అత్యంత అప్త మిత్రుడని ఆయన వెల్లడిం చారు. నేరాలు చేసి ఎప్పుడు అడ్డంగా దొరికిపోయినా తాను చేయలేదని బుకాయించడం కాకాణికి మొదటి నుంచి అలవాటేనని విమర్శించాడు. కల్తి మద్యం పంచి ఏడుగురు అమాయకుల చావుకు కారణ మైనప్పుడు కూడా కోర్టుకు పోయి బెయిల్ తెచ్చుకు న్నాడని తెలిపారు. నకిలీ పత్రాల కేసులోనూ సుప్రీం కోర్టుకు పోయి బెయిల్ తెచ్చుకున్నాడు. కానీ నేరం చేశానని ఒప్పుకోలేదని గోవర్ధన్ రెడ్డి గత చరిత్ర చూసుకుంటే అంతర్రాష్ట్ర మాఫియాతో ఆయనకు ఉన్న సంబంధాలు స్పష్టంగా కనిస్తాయన్నారు. 2014 ఎన్నికల సందర్భంగా కల్తీ మద్యం పంచి ఏడుగురి ప్రాణాలు బలితీసుకున్న ఘటనలో కాకాణి సహ ముద్దాయిలు బెంగళూరుకు చెందిన డ్రగ్ మాఫియా, ఎర్రచందనం మాఫియా, లిక్కర్ మాఫియాలో కీలకమైన వారు ఉన్నారని ఆయన తెలియజేసారు. కల్తీ మద్యం కేసులో కాకాణి స్నేహితులైన రాజేంద్ర నిర్మల్ కుమార్, ఎస్ఎన్ సంతోష్, కార్గో లోకేష్, కార్గో రమేష్ నలుగురూ బెంగళూరు వారేనని పేర్కొన్నారు. ఇంటర్నేషనల్ స్మగ్లర్ అప్పు ఇదే కేసులో రాజమండ్రి జైలులో ఉంటూ ప్రాణాలు కోల్పోయాడని చంద్రమోహన్ రెడ్డి చెప్పాడు. సింగపూరులో దొంగ పాసుపోర్టుతో దొరికిపోయిన వ్యక్తి కాకాణికి నకిలీ డాక్యుమెంట్ కేసులో సహ నిందితుడని వివరించాడు. అత్యంత నటోరియస్ మాఫియాతో కాకాణి గోవర్ధన్ రెడ్డికి చాలా సన్నిహిత సంబంధాలున్నాయని సోమిరెడ్డి వెల్లడించాడు. ఇప్పుడు మళ్లీ కొకైన్ తదితర డ్రగ్స్‌తో పాటు కాకాణి గోవర్ధన్ రెడ్డి స్టికర్ ఉన్న కారు, ఆయన పాస్ పోర్టుతో డ్రగ్ మాఫియా దొరికిపోయిందని అన్నారు. కర్ణాటకలో 224 మంది, ఆంధ్రాలో 175 మంది, తెలంగాణలో 119 మంది కలిపి 518 మంది ఎమ్మెల్యేలున్నారు. వారిలో ఒక్కొక్కరికి మూడు, నాలుగు రాష్ట్రాల్లోని ఏ ఒక్క ఎమ్మెల్యే కారు రేవ్ పార్టీలో దొరకలేదు. ఏ ఎమ్మెల్యే స్టికర్ చిక్కలేదు. ఒక్క కాకాణి గోవర్ధన్ రెడ్డి స్టికర్‌తో ఉన్న కారు మాత్రమే దొరికింది నిజం కాదా అని ఆయన ప్రశ్నించాడు. కాకాణి చెప్పినట్లు అది డూప్లికేట్ అయితే దానికి కాకాణి గోవర్ధన్ రెడ్డి స్టికర్ మాత్రమే దొరికిందా, కాకాణి పాస్‌పోర్టు అక్కడ ఎందుకుందని సోమిరెడ్డి నిలదీశాడు. నకిలీ పత్రాల తయారీలో కాకాణిని మించిన డాన్‌లేరు. కల్తీ మద్యం రాకెట్ లోనూ కాకాణే కింగ్. ప్రతి కేసులో కాకాణి జైలుకు పోకుండా తప్పించుకున్నాడు అంతే. మిగిలిన వారంతా జైలు ఊచలు లెక్క పెట్టారని తెలియజేసారు.కల్తీ మద్యం తయారీ, ఎర్రచందనం స్మగ్లింగ్, డ్రగ్ మాఫియా, నకిలీ పత్రాలు సృష్టించడం, విదేశీ బ్యాంకుల స్టేట్మెంట్ల తయారీ, నకిలీ పాసుపోర్టులు, వీసాలు, ఇమ్మిగ్రేషన్ స్టాంపుల తయారీ, విదేశాల్లో ఆస్తుల పేరిట పత్రాల సృష్టీకరణ వంటి నేరాల్లో ప్రమేయమున్న అంతర్రాష్ట్ర ముఠా ఇదేనన్నారు. ఇది ఏపీతో పాటు తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, పాండిచేరి, గోవాకు చెందిన అంతర్రాష్ట్ర ముఠా నేనని సోమరెడ్డి వక్కాణించాడు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి దీనిని అంతర్రాష్ట్ర సమస్యగా పరిగణించి మాఫియా నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశాడు. కాకాణి గోవర్ధన్ రెడ్డి గొప్పలు చెప్పాలంటే ఇలాంటి ప్రెస్ మీట్‌లు చాలవు. ఒక పుస్తకం రాసేంత చరిత్ర ఆయనదని తెలిపారు. ఒక ప్రజాపోరాటంపైకి ఉసిగొల్పేందుకు 100 మంది హిజ్రాలను సృష్టించిన మహానుభావుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి అని మండిపడ్డారు. సర్వేపల్లి నియోజకవర్గం నుంచి అనుమతి లేకుండానే వైట్ క్వార్ట్జ్ అక్రమ మైనింగ్ చేసి విదేశాలకు ఎగుమతి చేసిన ఇంటర్నేషనల్ డాన్ కాకాణి అని ఆరోపించారు. గోవర్ధన్ రెడ్డి ఆగడాలు ఒక్క నియోజకవర్గానికి, ఒక్క జిల్లాకు, ఒక్క రాష్ట్రానికి పరిమితం కాలేదు. ఇది కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జూన్ 4న గ్యాంగ్ లీడర్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి సీటు నుంచి దిగిపోతున్నాడు. తెలుగుదేశం పార్టీ కూటమి అధికారం చేపట్టబోతోందని, ప్రస్తుతం కర్ణాటక ప్రభుత్వం, ఏపీలో రాబోతున్న టిడిపి కూటమి ప్రభుత్వం, కేంద్రంలో రాబోతున్న ఎన్డీఏ, విద్రోహ శక్తులుగా మారిన ఈ అంతర్రాష్ట్ర గ్యాంగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరుకుంటున్నానని చంద్రమోహన్ రెడ్డి అన్నారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి నడిపిన ల్యాండ్ మాఫియా, మైనింగ్ మాఫియా, లిక్కర్ మాఫియా, ఫేక్ డాక్యువమెంట్స్ మాఫియా ఇప్పుడు డ్రగ్ మాఫియాకు సంబంధించిన ప్రతి ఆధారాన్ని నేను ప్రభుత్వాలకు సమర్పించబోతున్నానని ఆయన తెలియజేసారు.

## పకడ్బందీగా టెన్త్,ఇంటర్ అడ్వాన్స్డ్ సప్లమెంటరీ పరీక్షలు

### 24 నుంచి జూన్ 3వ తేది వరకు పదో తరగతి సప్లమెంటరీ పరీక్షలు
### 24 నుంచి జూన్ 1 వరకు ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు
### జిల్లా రెవెన్యూ అధికారి లవన్న



నెల్లూరు అర్బన్, మే 21, ప్రభాతవార్త జిల్లాలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్డ సప్లవమెంటరీ పరీక్షలను ఎలాంటి లోటు పాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులందరూ సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి లవన్న అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ వీసీ హాల్‌లో 10వ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్డ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహణ పై వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ వీసీ హాల్‌లో 10వ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్డ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణ పై వివిధ శాఖల అధి.కారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్‌ఓ లవన్న మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీ నుంచి జూన్ 3 వరకు పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు నిర్వ హించనున్నట్లు డిఆర్‌ఓ చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 39 పరీక్షా కేంద్రాల్లో 7083 మంది విద్యార్థులు సప్లమెంటరీ పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. అలాగే ఈ నెల 24 నుంచి 1వ తేది వరకు ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలను ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 వరకు రెండు పూటలా పరీక్షలు నిర్వహిస్తామన్నారు. జిల్లాలో 61 పరీక్షా కేంద్రాల్లో 20298 మంది ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు, 5592 మంది ఇంటర్ రెండవ సంవత్సరం విద్యార్థులు మొత్తం 25890 మంది విద్యార్థులు ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలకు హాజరుకానున్నట్లు చెప్పారు. పరీక్ష సమయానికి నిర్ణీత సమయాన్ని కంటే ముందుగా పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు చేరుకునేలా, ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ రెండు పబ్లిక్ అడ్వాన్స్డ సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధించి పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలన్నారు. పోలీస్ శాఖ ద్వారా పరీక్ష కేంద్రాల సమయంలో 144 సెక్షన్ అమలు చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల సమీపంలో ఎక్కడా కూడా జిరాక్స్ కేంద్రాలు ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో గుర్తింపు పొందిన అధికారులు, సిబ్బంది మాత్రమే ఉండాలన్నారు. ఇతర వ్యక్తులు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా పరీక్షా కేంద్రాలలో వైద్య ఆరోగ్య శాఖ ద్వారా పరీక్షా కేంద్రాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, అలాగే ప్రథమ చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షల సమయంలో అంతరాయం లేని నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని, అలాగే ప్రథమ చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షల సమయంలో అంతరాయం లేని నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్తు శాఖ అధికారులకు సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో తాగునీరు ఏర్పాటు చేయాలని సూచించారు. మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. జిల్లాలోని ఆయా మున్సిపాలిటీల ద్వారా పరీక్షా కేంద్రాల వద్ద శానిటేషన్ పనులను చేయించాలని అన్నారు. ఆర్‌టిసి వారు విద్యార్థులకు సౌకర్యవంతంగా పరీక్షలకు ఒక గంట ముందుగానే వెళ్లే విధంగా వివిధ గ్రామాల నుంచి బస్సులను ఏర్పాటు చేయాలని అన్నారు. ఎలాంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు భద్రత, మౌలిక వసతులు కల్పించి పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలని డిఆర్‌ఓ సూచించారు. జూన్ 1 నుంచి 8 వరకు టెన్త్, ఇంటర్ ఏపి ఓపెన్ స్కూల్ సొసైటీ పబ్లిక్ పరీక్షలు జూన్ ఒకటో తేది నుంచి 8వ తేది వరకు ఏపి ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్ పబ్లిక్ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు డిఆర్‌ఓ లవన్న తెలిపారు. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఓపెన్ స్కూల్ ఇంటర్ పరీక్షలను నిర్వహించనున్నట్లు చెప్పారు. తొలుత జిల్లాలో పదో తరగతి, ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహణకు చేపట్టాల్సిన కార్యచరణ పై ఆర్ఐఓ శ్రీనివాసులు, డిఈవో రామారావు కమిటీ సభ్యులకు వివరించారు. ఈ సమావేశంలో డిపిఓ సుస్మిత, జడ్పి సిఈవో కన్నమనాయుడు, డిప్యూటీ డిఈవోలు లక్ష్మీ ప్రసన్న, రఘురామయ్య,ప్రసాద్‌రావు, గోపాల్ పాల్గొన్నారు.

## మొబైల్ హంట్ సేవలు ఉపయోగించుకోండి..జిల్లా ఎస్పీ





**నెల్లూరు క్రైమ్,మే 21,ప్రభాతవార్త:** సెల్ ఫోన్లు పోగొట్టుకున్నవారు ఊరికి గురైన వారు జిల్లాలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న మొబైల్ హంట్ సేవలను ఉపయోగించుకోవాలని జిల్లా ఎస్పీ కే.ఆరిఫ్ హఫీజ్ సూచించారు.మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న సుమారు 600 మంది బాధితులకు మంగళవారం స్థానిక ఉమేష్ చంద్ర సమావేశం మందిరంలో జరిగిన కార్యక్రమంలో అందజేశారు.ఈ మొబైల్ ఫోన్ల విలువ సుమారు కోటి 50 లక్షలు ఉంటుందని ఎస్పీ తెలిపారు.ఆయన మాట్లాడుతూ మొబైల్ ఫోన్ వాడకం అనేది ప్రస్తుత దైనందిక జీవితంలో ఒక భాగమని,అవి చోరీకి గురికాకుండా కొత్తగా వ్యవహరించాలని సూచించారు.జిల్లాలో మొబైల్ హంట్ సేవలు విస్తృతంగా నిర్వహి స్తున్నామని,ఫోన్ పోయిన సందర్భంలో పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేయాల్సిన అవసరం లేదని,మొబైల్ హంట్ ద్వారా అవసరమైన సమాచారాన్ని అందజేస్తే సరిపోతుందని తెలిపారు.ఇప్పటివరకు జిల్లాలో ఆరు విడతల్లో సుమారు రూ.5,85,2385 సెల్ఫోన్లను బాధితులకు అందజేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఫోన్లో రికవరీలో చూపిన సైబర్ క్రైమ్ అనాలసిస్ సిబ్బందిని,ఆయా పోలీస్ స్టేషన్లో సిబ్బందిని అభినందించారు.ఆశలు వదులుకున్న ఫోన్లు తిరిగి చేతికి అందడంతో బాధితులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అధనపు ఎస్పీ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి



**నెల్లూరు టౌన్, మే21, ప్రభాతవార్త :** పేదల కోసం ప్రభుత్వం ఇచ్చే వివిధ సంక్షేమ పథకాలను, ప్రభుత్వా సుపత్రుల ద్వారా అందజేసే మందులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నెల్లూరు డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ఖాదర్ వలీ సూచించారు. మంగళవారం నెల్లూరు కొండాయపాలెం అబైండింగ్ హోప్ ట్రస్ట్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి 200 మందికి న్యూట్రిషన్ ఫుడ్ అందజేస్తున్న ట్రస్టు చైర్మన్ నిర్మల్ కుమార్‌ను అభినందించారు. 15 మందితో మొదలైన ఈ కార్యక్రమం ప్రస్తుతం 200మందికి చేరుతుందని ఒక్కొక్కరికి రూ.1500లు ఖర్చు పెట్టడం గొప్ప విషయమని ఆయన ప్రశంసించారు. ప్రభుత్వం అవసరమైన వారికి విలువైన మందులు అందజేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని, వాటితో పాటుగా బలవర్ధమైన ఆహారాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. సేవ అనేది అందరూ చేయలేరని, కొందరు మాత్రమే చేస్తారని ఆర్థికంగా కాకుండా మాటసాయమైన అవసరమైన వారికి చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వం అన్ని కార్యక్రమాలు నిర్వహించలేదని, దాతలు స్వచ్ఛంద సంస్థలు తోడ్పడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ట్రస్టు చైర్మన్ నిర్మల్ కుమార్ మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా పేదలు, బడుగు, బలహీన వర్గాల వారికి అన్ని రకాల సహాయ సహకారం అందిస్తున్నామని, ఈ కార్యక్రమంలో ఎంతమందికైనా న్యూట్రిషన్ ఫుడ్ అందించేందుకు సిద్ధమేనని ఆయన అన్నారు. పాదర్ రోసారయో, ఏ.జయప్రకాష్, ఫాదర్ లివింగ్‌స్టన్, రూట్ బినోమి, మరియమ్మ, శశి, దేవకృప, విలియమ్స్, క్రాంతి, హేమంత్, జయ పాల్గొన్నారు.

## పుస్తక పఠనం ద్వారా మేధస్సు పెరుగుదల



**రాపూరు, మే21ప్రభాతవార్త :** ప్రతి నిత్యం పుస్తక పఠనం ద్వారా విద్యార్థులలో మేధస్సు పెరుగుతుందని జోరేపల్లి గ్రామ రెవెన్యూ అధికారి ఎస్.జనార్ధన్ తెలిపారు. రాపూరు గ్రంధాలయంలో విద్యార్థులకు నిర్వహిస్తున్న వేసవి శిక్షణా తరగతులలో బాగంగా ఆయన విద్యార్థులకు పుస్తక పఠనం ద్వారా చేకూరే లాభాలను వివరించారు. ప్రతి నిత్యం పుస్తకాలు, పత్రికలు చదవడం ద్వారా జనరల్ నాలెడ్జ్ పెరుగుతుందన్నారు. తద్వారా విద్యార్థులకు పోటీ పరిక్షలలో విజయం సాధించవచ్చని తెలిపారు. ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా గ్రంధాలయానికి వచ్చి పుస్తకాలు,పత్రికలు చదివి విజ్ఞానాన్ని పెంపోందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ అధికారిణి జె.ధనమ్మ, సహాయకుడు కె.వెంకటేశ్వర్లు, పలువురు పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జానీమాస్టర్‌పై వైసిపి పేటియం బ్యాచ్ ఆరోపణలు చేయడం సరైన పద్దతి కాదు



**కావలి రూరల్, మే 21 ప్రభాతవార్త :** జనసేన పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ వైస్ చైర్మన్ జానీమాస్టర్‌పై చిల్లర కోసం కక్కుర్తిపడి వైసిపి పేటియం బ్యాచ్ ఆయన ఔనత్యాన్ని దెబ్బతీస్తూ విమర్శిస్తే ఊరుకునేది లేదని జనసేన పార్టీ కావలి రూరల్ మండల అధ్యక్షుడు తుళ్ళూరు తిరుపతిస్వామి హెచ్చరికలు చేశారు. కావలి రామమూర్తిపేటలోని జనసేన పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సిద్దు కార్యాలయంలో సిద్దు ఆదేశాల మేరకు మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తుళ్ళూరు తిరుపతిస్వామి మాట్లాడారు. జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ సిద్దాంతాలు, విధివిధానాలు చూసి జానీమాస్టర్ జనసేన పార్టీలోకి రావడం జరిగిందన్నారు. రేవ్ పార్టీ జరిగింది బెంగుళూరులో అని ఆ సమయంలో జానీ మాస్టర్ బిజీ షెడ్యూల్‌తో హైదరాబాద్‌లో వున్నారని తెలిపారు. దీనిపై జానీమాస్టర్ కూడా సోషల్ మీడియా ద్వారా తెలియజేయడం జరిగిందన్నారు. రేవ్ పార్టీలో జానీ మాస్టర్ పాల్గొన్నాడని ప్రచారం చేయడం సరైన పద్దతి కాదన్నారు. జానీ మాస్టర్‌కు ఎటువంటి వ్యసనాలు లేవని,రేవ్ పార్టీలో పాల్గొనడం అనేది హాస్యాస్పదంగా వుందన్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక ఈ విధంగా పనికిమాలిన ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు. ఇకనైనా పేటియం బ్యాచ్ వాస్తవాలు తెలుసుకుని చిల్లర కోసం కక్కుర్తి పడకుండా విధానపరమైన అంశాల మీద విమర్శించాలని తెలిపారు. అసలైన రేవ్ పార్టీ జూన్ 4వ తేది మొదలవుతుందని ఖబడ్దార్ అని హెచ్చరికలు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రామకృష్ణ, జయరామ్, బాలు, హరీష్, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ నేతకు పితృవియోగం



**కోవూరు, మే 21 ప్రభాతవార్త :** కోవూరుకు చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు భీమతాటి శ్రీధర్ తండ్రి అయిన భీమతాటి చిన్నయ్య మృత్యువాత పడ్డారు. ఈ మేరకు మంగళవారం ఆ మృతదేహాన్ని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి పరామర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులైన ఎంపీటీసీ సభ్యులు జ్యోత్స్న, తదితరులను పరామర్శించి తమ సానుభూతిని తెలియజేశారు. ఈ సమయంలోనే గుండె దిటవు చేసుకుని ధైర్యంగా ఉండాలని వారిని ఓదార్చారు. వైసీపీ నాయకులు శివకుమార్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## గ్రంధాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం

అల్లూరు, మే 21 ప్రభాతవార్త చిన్నారులకు వేసవి విజ్ఞాన శిబిరాలు, శిక్షణా తరగతులను అల్లూరు గ్రంధాలయంలో గ్రంధాలయ లైబ్రేరియన్ కోటేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 15వ తేది నుండి నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరం, శిక్షణా తరగతులలో పది పిల్లలకు కథలు చెప్పడం, గేమ్స్ ఆడించడం నిర్వహించామని తెలిపారు. చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొంటాం : జిల్లా ఎస్పి



**నెల్లూరు క్రైం, మే 21, ప్రభాతవార్త** ఎలాంటి కఠిన పరిస్థితులనైనా దీటుగా ఎదుర్కొనేలా పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని జిల్లా ఎస్పి కె ఆరిఫ్ హాఫిజ్ స్పష్టం చేశారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కౌంటింగ్ నేపథ్యంలో పోలీసు సిబ్బంది సమయస్ఫూర్తిగా వ్యవహరిస్తూ శాంతి భద్రతలను పరిరక్షించటమే ధ్యేయంగా అడిషనల్ ఎస్పి (ఏ ఆర్) ఆధ్వర్యంలో స్పెషల్ పార్టీ పోలీస్ సిబ్బంది స్థానిక గాంధీ బొమ్మ వద్ద మంగళవారం సాయంత్రం మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ నిర్వహించారు. ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినా, హింసాత్మక చర్యలకు పాల్పడినా, ఎవరైనా అల్లర్లు చేస్తున్న సమయాల్లో ఎలా స్పందించాలి, జన సమూహాలను ఎలా కంట్రోల్ చేయాలి వంటివి డెమో ద్వారా ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తూ విధ్వంసానికి ప్రయత్నించే అల్లరిమూకలను అణచి వేసేందుకు అత్యవసర సమయంలో పరిస్థితిని అదుపులోకి తీసుకొని వచ్చేలా ప్రత్యేక టీములు ఏర్పాటు చేశామన్నారు. ప్రశాంత వాతావరణంలో ప్రజాజీవనం జరిగేలా నిరంతరం అప్రమత్తంగా ఉన్నట్లు తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా అల్లర్లు గొడవలు సృష్టించే వ్యక్తుల పట్ల చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు. ఈ మాక్ డ్రిల్ కార్యక్రమంలో జిల్లా ఎస్పితో పాటు అడిషనల్ ఎస్పి(అడ్మిన్) సౌజన్య, టౌన్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, టౌన్ ఇన్స్పెక్టర్స్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దళిత, గిరిజన అత్యాచార బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి



**కావలి, మే 21 ప్రభాతవార్త :** కలెక్టర్ కరుణించి దళిత, గిరిజన అత్యాచార బాధితులకు నష్టపరిహారం ఇవ్వాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి కోరారు. కావలి ఆర్డీవో కార్యాలయం వద్ద మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లి మాట్లాడారు. నెల్లూరు జిల్లాలో 2023-24 సంవత్సరానికి సంబంధించి అత్యాచారాలకు గురైన దళిత, గిరిజన మహిళలకు, బాలికలకు ఎస్సీ,ఎస్టీ చట్టం ద్వారా వచ్చే నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. ఎన్నిసార్లు కలెక్టర్‌కు అర్జీలు ఇచ్చినా ఖజానాలో డబ్బులు లేవని సమాధానం చెబుతున్నారన్నారు. బాధితులకు 42 కేసుల్లో 18 లక్షల రూపాయల వరకు నష్టపరిహారం ఇవ్వాలని చార్జిషీట్‌లో దాఖలు చేసి కలెక్టర్‌కు పెట్టి వున్నారని తెలిపారు. అయినా అధికారులు స్పందించలేదన్నారు. బాధితులు కోర్టుల చుట్టు తిరగడానికి నయాపైసా లేకుండా బాధపడుతున్నారన్నారు. అత్యాచారాలకు గురికావడం, నష్టపరిహారం అందక మనోవేదనకు గురవుతున్నా జగనన్న ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రిజర్వ్ బ్యాంక్ నుండి 16 వేల కోట్ల రూపాయలు అప్పు తెచ్చిందని తెలిపారు. 10 వేల కోట్ల రూపాయలు కేవలం కాంట్రాక్టర్లకు ఇచ్చారన్నారు. అత్యాచార బాధితులకు ఇచ్చేందుకు 18 లక్షలు రూపాయలు లేకపోవడం దారుణమైన విషయమన్నారు. కలెక్టర్ అయినా స్పందించి బాధిత మహిళలకు, బాలికలకు నష్టపరిహారం 42 కేసుల్లోని వారికి డబ్బులు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దేవరకొండ హజరత్తయ్య, మందా వెంకటేశ్వర్లు, ముక్కు మోహన్‌రావు, చౌటూరి లక్ష్మయ్య, జెడ్డా వాసు,జరుగుమల్లి విజయరత్నం తదితరులు పాల్గొన్నారు.

## ఉలవపాడు జీవీఎంఎస్ జూనియర్ కళాశాలలో దరఖాస్తులు



**ఉలవపాడు, మే 21, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉలవపాడులోని జీవీఎంఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 22నుండి జూన్1వ తేదీ వరకు మొదటి విడతగా జూనియర్ ఇంటర్ అడ్మిషన్స్ జరుపనున్నట్టు, అదే విధంగా జూన్ 10నుండి జూలై 30వరకు రెండో విడత జూనియర్ ఇంటర్ అడ్మిషన్స్ జరుపనున్నట్లు జీవీఎంఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గారపాటి గోపిచంద్ ప్రకాష్ తెలిపారు. కళాశాలలో ఎంపీసీ ఇంగ్లీష్, తెలుగు మీడియం, బైపీసీ ఇంగ్లీష్, తెలుగు మీడియం, సీఈసీ తెలుగు మీడియం గ్రూపులు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఐఎఫ్‌పీ ప్యానెల్స్ ద్వారా ఆన్‌లైన్ విధానంలో విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. దాతల సహాయంతో ఉచిత మధ్యాహ్న భజనం అందిస్తున్నామని ఆయన తెలిపారు. కావున ప్రతి విద్యార్థినీ, విద్యార్థులు సకాలంలో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ విద్యార్థులను కోరారు.

## వైభవంగా హనుమంతుని గ్రామోత్సవం



**చేజర్ల మే 21 ప్రభాతవార్త :** చేజర్ల మండలంలోని కొట్టాల గ్రామం లో కోదండరాముని బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం వైభవంగా స్వామి వారి గ్రామోత్సవం కన్నులపండుగగా నిర్వహించారు. ప్రతి ఏడాది గ్రామంలో ఐదు రోజులు కోదండరాముని బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నామని అన్నారు. అలాగే ఈ ఏడాది బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండో రోజు హనుమంతసేవలో గ్రామోత్సవం నిర్వహించారు. స్వామి వారిని సుగంధ పుష్పాలాతో అలంకరించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గోని స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. 5 రోజులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## పరమానందాశ్రమంలో లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణం



**కలువాయి మే 21 ప్రభాతవార్త :** మండలంలోని రాజుపాళెం సమీపంలోని పరమానంద ఆశ్రమంలో మంగళవారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవాన్ని వేదపండితులు కన్నుల పండుగగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా స్వామి వారికి అభిషేకం, స్నపన తిరుమంజనం తోపాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రాజుపాళెంకి చెందిన నంది మండలం పృద్వీరాజ్‌వర్మ,ఉషారాణి, నంది మండలం ప్రణీత్‌వర్మ,షాలిని దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు.ఆలయ అర్చకులు ఈదూరు రామాచార్యులు జియ్యర్ ఎడ్యుకేషన్ ట్రస్టు పరామనంద ఆశ్రమం సోమశిల చైర్మన్ వేమారెడ్డి రఘునంద నరెడ్డి శ్రీలతా దంపతులు పూజలు నిర్వహించారు.అనంతరం అర్చకులు తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

## శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానంలో ఘనంగా ధ్వజారోహణ



**కావలి, మే 21 ప్రభాతవార్త** కావలి రామమూర్తిపేటలో వేంచేసి వున్న శ్రీ సత్యనారాయణ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండో రోజైన మంగళవారం ఉదయం 8 గంటలకు ఘనంగా ధ్వజారోహణ కార్యక్రమం జరిగింది. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఈ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాత్రి 8 గంటలకు శేషవాహనం, ఉత్సవం వైభవంగా జరిగింది. శ్రీ స్వామి వారు శేషవాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. దేవస్థానం నుండి ట్రంకురోడ్డులో స్వామి వారు శేషవాహనంపై ఊరేగారు. భక్తులు స్వామి వారిని దర్శించుకుని తరించారు. ఆలయ అర్చకులు డి.శ్రీనివాసాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## రైతులతో అల్లూరు వ్యవసాయాధికారి సమావేశం



అల్లూరు, మే 21 ప్రభాతవార్త అల్లూరు వ్యవసాయ కార్యాలయంలో మంగళవారం అల్లూరు మండల వ్యవసాయ శాఖ ఇన్‌చార్జ్ అధికారి విజయ్‌భాస్కర్ రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి వ్యవసాయాధికారి మాట్లాడుతూ ప్రతి రైతు వారి పొలంలో భూసార పరీక్షలు చేసుకోవడం వల్ల ఎంతో ఉపయోగం వుంటుందన్నారు. దీని వల్ల భూమిలోని లోపాలను గుర్తించి తగు మోతాదులో ఎరువులు వాడి నివారణ చర్యలు చేపట్టవచ్చని తెలిపారు. రాబోయే సీజన్‌ను దృష్టిలో పెట్టుకొని రైతులందరికి పచ్చరొట్టె విత్తలైన పిల్లిపెసర, జనుము, జీలగ విత్తనాలను సబ్సిడీపై రైతులకు త్వరలో ఆర్‌బికెల ద్వారా అందజేస్తామని తెలిపారు.

## పచ్చి రొట్టతో నాణ్యమైన దిగుబడి-వ్యవసాయ అధికారి



**విడవలూరు, మే 21,ప్రభాతవార్త:** మండలంలో వరి సాగుబడి భాగంలో నాణ్యమైన దిగుబడి రావాలని ఆలోచనతో మండల వ్యవసాయ అధికారి కృష్ణయ్య మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో తెలియజేశారు. మాట్లాడుతూ ఆర్.బి.కే లను సందర్శించి ఆయన మాట్లాడుతూ పచ్చి రొట్ట ఎరువులు వివిధ రకాలైన అని అదుపులో ఈ ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దాడులు చేయడం హేయం



**నెల్లూరు, మే 21, ప్రభాతవార్త - వైద్యం :** శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం సామాజిక ఆరోగ్య కేంద్రంలో విధి నిర్వహణలో ఉన్న వైద్య సిబ్బందిపై దాడులు చేస్తూ వైద్య సిబ్బందిన భయభ్రాంతులకు గురి చేయడం దుర్మార్గమని ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చేజర్ల సుధాకర్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం నగరంలోని హరినాధపురంలో సుధాకర్ విలేకరుల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర వైద్య సేవలు అందించే వైద్యాధికారులు, వైద్య సిబ్బందిని ఇష్టారాజ్యంగా వ్యవహరించి కొట్టడం, హాస్పిటల్ ఫర్నిచర్, రికార్డులు ధ్వంసం చేయడం బాధాకరమన్నారు. ఇలాంటి అరాచక శక్తులకు గుణపాఠం వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని మరొకసారి ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హంస జిల్లా నాయకులు మజారర్లా పరిమళ, జలీల్ అహ్మద్ కోవూరు తాలూకా నాయకులు బెనర్జీ, ఆసియా బేగం, వేణు, సుమతి, ఉమావర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సింహ వాహనంలో కోదండరాముడు



**కోవూరు, మే 21 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం దేవస్థానం ఆధ్వర్యంలో పల్లకి సేవ కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. కోవూరు పురవీధుల్లో సింహ వాహనంలో కోదండ రాముడు భక్తులు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా యూఎస్ఏకు చెందిన బుద్ధి భీమేశ్వరరావు, సుధా దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి, భక్తులు అధిక సంఖ్యలో ఉన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, మే 21 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం ప్రాతఃకాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయ బద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారికి నాగవల్లిపత్రాలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా స్వామివారికి పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, భక్తులు ఉన్నారు.

## వేడెక్కిన సర్వేపల్లి..

**మనుబోలు, మే 21, ప్రభాతవార్త** సర్వేపల్లి నియోజకవర్గం మంగళవారం వేడెక్కింది. బెంగుళూరులో రేవ్ పార్టీలో కాకాణి కారు స్టిక్కర్ దొరకడం తెలిసిందే. ఈ వ్యవహారంపై మంగళవారం ఉదయం సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి టీడీపీ కార్యాలయంలో ప్రెస్‌మీట్ పెట్టారు. ఆ ప్రెస్‌మీట్‌లో బెంగుళూరులో కాకాణి గోవర్ధన్‌రెడ్డి రేవ్ పార్టీలో కారు స్టిక్కర్, పాస్ పోర్టు దొరికావని పలు ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలపై రాష్ట్ర వ్యవసాయ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేసి మంగళవారం సాయంత్రం కౌంటర్ ఇచ్చారు. ఈ కౌంటర్‌లో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిపైన వాడివాడీగా విమర్శలు సంధించారు. తనపై వచ్చిన ఆరోపణలను ఖండిస్తూనే సోమిరెడ్డిపైన నిప్పులు చెరిగాడు. ఈ ఇద్దర నేతల ప్రెస్‌మీట్‌ల వీడియో క్లిప్పింగ్స్ సోషల్ మీడియాలో హల్చల్ చేశాయి. మంగళవారం సాయంత్రం రాష్ట్ర వ్యాప్తంగా ఇద్దరిపై చర్చ జరిగింది. అలాగే సర్వేపల్లి నియోజకవర్గంలో అటు వైకాపా నేతలు, ఇటు టీడీపీ నాయకులు రెండు ప్రెస్‌మీట్‌లను చాలా ఉత్కంఠంగా వీక్షించారు. అటు వైకాపా నాయకుల్లో రాజకీయ వేడి ఇటు తెలుగుదేశం నాయకుల్లో ఈ వ్యవహారం రాజకీయ గందరగోళం సృష్టించింది. ఎలక్షన్ సమయంలో ఇద్దరి నేతలు ప్రచారంలో మాత్రమే విమర్శించుకోగా ఎన్నికలు ముగిసి కౌంటింగ్‌కు రోజులు దగ్గర పడుతున్న సమయంలో కాకాణి రేవ్‌పార్టీ వ్యవహారం నియోజకవర్గంలో వేడి పుట్టించింది. సోమిరెడ్డి, కాకాణి మధ్య సర్వేపల్లి నియోజకవర్గంలో పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటున్న సంగతి తెలిసిందే. మంగళవారం సర్వేపల్లి నియోజకవర్గంలో ఇద్దరి మీడియా సమావేశాలు హాట్ న్యూస్‌గా చర్చనీయాంశంగా మారాయి.

## 50శాతం సబ్సీడీపై పచ్చిరొట్ట విత్తనాలు



కొడవలూరు మే 21 ప్రభాతవార్త : కొడవలూరు మండలం, నార్త్‌రాజుపాలెం గ్రామం నందు మంగళవారం పిఎం ప్రణామ్ భూసార పరిరక్షణపై అవగాహన సదస్సును మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె రైతులతో మాట్లాడుతూ పచ్చిరొట్ట విత్తనాలైన జీలగలు, జనుములు, పిల్లి పెసరపై 50శాతం సబ్సీడీపై, కేజీ జీలగలు రూ, 44 జనుము లు రూ, 44, పిల్లి పెసర రూ, 67కు పంపిణీ చేయటం జరిగింది అన్నారు. కాబట్టి రైతులందరూ పచ్చి రొట్ట విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంతేకాక రైతులందరూ ప్రకృతి వ్యవసాయం నానో యూరియా, నానో డిఎపి, బయోఫర్టిలైజర్స్ ఉపయోగాలు మరియు ఆవశ్యకతలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీశివజ్ఞన, రైతులు పాల్గొన్నారు.

## కోనలో బంగారు హనుమంత వాహనంపై నృసింహుని విహారం

పెంచలకోన(రాపూరు),మే21ప్రభాతవార్త ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారికి నిర్వహిస్తున్న వార్షికబ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజైన మంగళవారం రాత్రి శ్రీవారు బంగారు హనుమంత వాహనంపై రామావతారంలోకోనలోని మాఢవీధులలో విహరించారు. ఇందులో బాగంగా స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి వారినిపలు రకాలైన పుష్పాలతో రామావతారంలో శోభాయమానంగా అలంకరించి బంగారు హనుమంత వాహనంపై వుంచి మంగళ వాయిద్యాలు,భాజాభజంత్రీలు,గిరిజన వాయిద్యాల నడుమ,భక్తుల గోవింద నామస్మరణలతో స్వామి వారికి బంగారుహనుమంత వాహన సేవ వైభవంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామి వారి బంగారు హనుమంతవాహన సేవలో పాల్గోని గోవింద నామస్మరణలు చేస్తూ పరవశించి పోయారు.స్వామి వారి బంగారు హనుమంతవాహన సేవ సందర్భంగా ఆలయం వద్ద నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానోఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప కమిషనర్ కె. విజయ సాగర్ బాబు,చెంగాళమ్మ దేవస్థానం ఎసి డబ్బుగుంట వెంకటేశ్వర్లు,దేవస్థానం ఎఇ వినోద్ ఆలయ సీనియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ,నరసింహ, ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి,వినోద్ స్వామి, నాగరాజ స్వామి తదితరులు న్నారు. స్వామి వారి బంగారు హనుమంత వాహన సేవ సందర్భంగా ఆలయం వద్ద తోపులాటలు,అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రాపూరు సిఐ యం.సుబ్రమణ్యం,ఎస్ఐ మల్యా ద్రీలు,పోలిసు సిబ్బందితో భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## రైలు ఢీకొని వ్యక్తి మృతి

**నెల్లూరు క్రైమ్,మే 21,ప్రభాతవార్త :** రైలు ఢీకొనడంతో గుర్తు తెలియన వ్యక్తి మృతి చెందిన సంఘటన నగరంలో మంగళవారం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే...నగర శివారులోని కల్లూరు పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ సమీపంలో రైలు ఢీకొనడంతో సుమారు పాతికేళ్ల వయసు కలిగిన వ్యక్తి గాయాల పాలై మృతి చెందారు.మృతుడు ఆకుపచ్చ కలర్ ఫ్యాంటు ధరించి ఉన్నాడు.విషయం తెలుసుకున్న నెల్లూరు రైల్వే ఎస్ఐ హరిచందన సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేపట్టారు.

## హనుమంత వాహనంలో శ్రీవేణుగోపాలస్వామి దర్శనం

**ఉలవపాడు, మే21, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉలవపాడులోని ఊరి నడుమ వేంచేసి ఉన్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివారు హనుమంత వాహనంపై దర్శనమిచ్చారు. స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు చక్రవర్తుల రంగనాథ చార్యులు ఆధ్వర్యంలో అభిషేక పూజలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా కోటిరెడ్డి, సుధీష్ చంద్రారెడ్డి వ్యవహరించారు. ఈ సందర్భంగా స్వామివారు హనుమంత వాహనంలో పురవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కుదారి పెంచల వరప్రసాద్, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అళహరి సుధాకర్‌పై అవాకులు చెవాకులు పేలితే ఊరుకునేది లేదు



**కావలి రూరల్, మే 21 ప్రభాతవార్త :** జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్‌పై అవాకులు చెవాకులు పేలితే ఊరుకునేది లేదని కావలి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు తీవ్రస్థాయిలో హెచ్చరికలు చేశారు. కావలి నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జనసేన పార్టీ నేతలు మాట్లాడారు. అళహరి సుధాకర్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తుంటే అది చూసి ఓర్వలేక కొందరు తమ పార్టీలోని వ్యక్తులే దుర్మార్గంగా ఆరోపణలు చేయడం మంచిపద్ధతి కాదన్నారు. నిన్నటి రోజున జనసేన నేతలు అనే పేరుతో కొందరు నాయకులు ఎవరో పోసిన టానిక్ తాగి మీడియా సమావేశంలో అళహరి సుధాకర్‌పై చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అళహరి సుధాకర్ మీలాగా దిగజారే వ్యక్తి కాదన్నారు. నియోజకవర్గం అంటే కావలి పట్టణం వరకే పరిమితం కాదని మిగిలిన నాలుగు మండలాలలో కూడా పార్టీని బలోపేతం చేసిన వ్యక్తి అన్నారు. మీకు దమ్ము, ధైర్యం వుంటే ఆధారాలతో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా అళహరి సుధాకర్‌తో కలిసి పనిచేసిన నేతలు ఎన్నికల సమయంలో అళహరి సుధాకర్‌ని తొలగించాలని డిమాండ్ చేయడం వారి స్వార్ధపూరిత రాజకీయాలకు ప్రత్యక్ష నిదర్శనమన్నారు. అళహరి సుధాకర్ వర్గం నేతలు వైసిపికి వత్తాసు పలికారంటూ తమపై బురదజల్లేందుకు ప్రయత్నించడం సిగ్గుచేటన్నారు. వైసిపి నుండి అళహరి సుధాకర్‌కు ముడుపులు అందినట్లు నిరూపించగలరా అని సవాల్ విసిరారు. కావలి నియోజకవర్గంలో ఓటు కూడా లేని నేతగా అళహరి సుధాకర్ అని చెప్పడం వారి అవివేకానికి అద్దంపడుతుందని మండిపడ్డారు. ఆయన కావలి పట్టణంలో ఓటు వేశారని గుర్తు చేశారు. ఇకనైనా దుర్మార్గపూరిత యోచనతో దుష్ప్రచారాలకు దిగడం మానుకోకపోతే రానున్న రోజులలో సరైన రీతిలో బుద్ధిచెప్పి చట్టపరంగా చర్యలు చేపట్టేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో జనసేన పట్టణ కమిటీ మెంబర్ మస్తాన్, నియోజకవర్గ కోఆర్డినేటర్ తిరుమలశెట్టి సుధీర్, కావలి రూరల్ మండల అధ్యక్షులు గుడిపల్లి వెంకయ్య, అల్లూరు మండల ఉపాధ్యక్షులు పడకల నాని, దగదర్తి మండల అధ్యక్షుడు తాళ్ళూరి వెంకట్ యాదవ్, బోగోలు మండల అధ్యక్షుడు తిరుమలశెట్టి వెంకటేష్, యూత్ కోఆర్డినేటర్ చంటి, ఐటి ఇన్‌చార్జ్ బాలు, రూరల్ మండల నాయకులు బాలు, అగస్టిన్, రాజేష్, బాబు, వీర మహిళలు లక్ష్మి, సాహితి, హెలెన్ లిఖిత, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణోత్సవం

**పొదలకూరు, మే 21, ప్రభాతవార్త :** పొదలకూరు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 22వ తేది బుధవారం లక్ష్మీ నరసింహ స్వామి జయంతి సందర్భంగా ఉదయం 10 గంటలకు పెంచల నరసింహ స్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ కళ్యాణానికి విచ్చేసిన మహిళా భక్తులకు ముత్యాల తలంబ్రాలు ఇవ్వబడునని తెలిపారు. భక్తులందరూ దేవస్థానంలో విచ్చేసి స్వామి వారి కళ్యాణాన్ని కనులారా చూసి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు. మధ్యాహ్నం 12 గంటలకు అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కళ్యాణానికి ఉభయదారులుగా నాగసూరి శ్రీనివాసులు, రజిత, వెంకటేష్, అలేఖ్య, సుజీవన్, అనూషలు వ్యవహరించనున్నారు.

## ఇసుక అక్రమ తవ్వకాలను అరికట్టాలి



**ఉలవపాడు, మే 21, ప్రభాతవార్త :** ఉలవపాడు మండలంలోని మన్నేటికోట, భీమవరం, ఆత్మకూరులో అనుమతి లేకుండా ఇసుక అక్రమ తవ్వకాలు సాగుతున్నాయని మండల ప్రజలు తెలిపారు. గ్రామంలో ట్రాక్టర్ల సాయంతో ఇసుకను తరలిస్తున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో కోడ్‌ను ఉల్లంఘించే ఇసుకాసురులు యధేచ్ఛగా కొనసాగిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని మండల ప్రజానీకం ఆరోపిస్తుంది. ఈ విషయమై సంబంధిత అధికారులు చట్టపరంగా చర్యలు తీసుకొని ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## పచ్చిరొట్ట విత్తనాలను 50 శాతం సబ్సిడీతో రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, మే 21 ప్రభాతవార్త :** పీఎం ప్రణామ్ భూసార పరీక్షపై మంగళవారం స్థానిక వ్యవసాయ ల్యాబ్‌లో రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ చేపట్టింది. ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత మాట్లాడుతూ పచ్చిరొట్ట విత్తనాలు 50 శాతం సబ్సిడీతో అందుబాటులో ఉన్నాయన్నారు. జీలుగ, పెసరు, జనుము కిలో 44 రూపాయల వంతున సరఫరా చేస్తున్నామని, ప్రతి ఒక్క రైతు ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. నారు తీసేటప్పుడు వేర్లు తెగిపోకుండా ఉండాలంటే కారుతోడు భూములకు అయితే జిప్సమ్ సెంటుకు 2 నుంచి 4 కిలోలు వేసి నీరు పెట్టి తీసివేస్తూ ఉండాలన్నారు. ఈ విధంగా రెండు లేక మూడు సార్లు చేపట్టాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి మాట్లాడుతూ పేరుకుపోయిన లవణాలు కరిగి తీసివేసిన నీటి ద్వారా బయటకు పోతాయన్నారు. దీని వలన వేరు వ్యవస్థ గొల్లబారి వేర్లు తెగకుండా ఉంటాయన్నారు. కొత్తతరం ఎరువులు అయిన నానో యూరియా, నానో డీఏపీలు వాడడం ద్వారా భూమి కాలుష్యాన్ని నివారించుకోవడమే కాకుండా ఖర్చు కూడా తగ్గించుకోవచ్చాన్నారు. ముఖ్యంగా రైతులు సేంద్రియ వ్యవసాయాన్ని ఆచరించడం ద్వారా ఆరోగ్య కరమైన పంట ఉత్పత్తులను పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వీఏఏలు శ్వేత, శిరీష, రైతులు ఉన్నారు.

## అడుగంటిన కనిగిరి రిజర్వాయర్ ఆందోళనలో ప్రజలు



**బుచ్చి మే 21 ప్రభాతవార్త :** కోవూరు డెల్టాకి వరప్రసాదిని అయిన కనిగిరి రిజర్వాయర్ అడుగంటింది. కనీసం మూగ జీవాలకు త్రాగునీరు విడుదల చేసేందుకు కూడా వీలు లేని పరిస్థితి ఏర్పడింది. గత సంవత్సరం ఈ సమయానికి సోమశిల డ్యామ్‌లో 30 టిఎంసిలు నీరు ఉన్నింది.ప్రస్తుతం డ్యామ్‌లో కూడా డెట్ స్టోరేజ కన్నా తక్కువగా 7 టిఎంసిలకు చేరుకుంది. కనిగిరి రిజర్వాయర్‌లో నీటి మట్టం పడిపోతే ప్రధానంగా బుచ్చిరెడ్డిపాళెం టౌన్‌లో భూగర్భ జలాలలు అడుగంటపోయే అవకాశం ఉంది.బుచ్చి టౌన్‌లో త్రాగునీటి ఎద్దడి ఏర్పడుతుంది. ప్రస్తుతం నైరుతి రుతపవనాలు ముందస్తుగా వస్తాయని వాతావరణ శాఖ చెబుతుంది. కాని నెల్లూరు జిల్లాలో గత కొన్ని సంవత్సరాలుగా బుతుపవనాల కన్నా తుఫాన్‌ల పైన ఆధారపడాల్సిన పరిస్థితి. నవంబర్ ,డిసెంబర్ నెలలో వచ్చే తుఫాన్‌ల వల్ల చెరువులు,నదులు,డ్యామ్‌లు నిండుతాయి. ప్రస్తుతం మే నెలలోనే చెరువులన్ని అడుగంటాయి. పెన్నానదిలో కూడా నీరు లేని పరిస్థితి. ఈరెండు జూన్.జులై నెలలో రాయలసీమ ప్రాంతంలో అన్నా వర్షాలు కురిసి డ్యామ్‌కి నీరు వస్తే కొంత ఊరట కలుగుతుంది.లేదంటే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి.గత 5 సంవత్సరాలుగా ఇటువంటి పరిస్థితి ఎప్పుడు ఏర్పడలేదు.మోటార్ల కింద రెండో కారు వేసిన రైతాంగం కూడా ఆందోళన చెందుతున్నారు.ప్రస్తుత వర్షాభావ పరిస్థితులు చూస్తుంటే జూన్,జులై,ఆగష్టు నెలలో సమృద్ధిగా వర్షాలు పడకపోతే ప్రజలు తీవ్ర నీటి ఎద్దడి ఎదుర్కోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది.వర్షాభావ పరిస్థితుల వల్ల రెండో కారు లేదు. అక్కడక్కడ మోటార్ల కింద రైతులు రెండో కారు వేశారు. కాలువలన్ని ఎండి పోయాయి. కనీసం మూగ జీవాలు త్రాగేందుకు కూడా తాగునీరు లేదు. వరుణదేవుడి కరుణ కోసం రైతులు,ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు.

## పెట్రోలు బాటిళ్లలో పట్టకపోవడంతో రైతులకు ఇబ్బందులు

**రాపూరు,మే21ప్రభాతవార్త :** ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు పెట్రోలు బంకులలో బాటిళ్లలో పెట్రోలు పట్టకపోవడంతో మండలంలోని రైతులు ఇబ్బందులు పడుతున్నారు. నిమ్మ చెట్లకు,మెట్ట పంటకు,వరి పైరుకు తెగుళ్ల నివారణకు స్ప్రే చేయాలంటే స్ప్రే మిషన్‌కు తప్పని సరిగా పెట్రోలు అవసరం కావడంతో రైతులు బాటిళ్లు తీసుకొని రాపూరులోని పెట్రోలు బంకులు వద్దకు వస్తున్నారు. పెట్రోలు బంకులోని సిబ్బంది మాత్రం ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు తాము బాటిళ్లలో పెట్రోలు పట్టమంటున్నారు. దీంతో రైతులు పంటలకు తెగుళ్ళు ఆశిస్తున్నాయని పెట్రోలు పట్టాలని బంకు సిబ్బందిని బతిమిలాడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు పంటకు పురుగుమందుల స్ప్రే చేసేందుకు సంబందించి బాటిళ్లలో పెట్రోలు పట్టేలా చర్యలు తీసుకొని రైతులకు పంటను తెగుళ్ల నుండి కాపాడుకునేలా చేయాలని రైతులు కోరుతున్నారు.

## మా పడుగుపాడుకు రహదారి సౌకర్యం కల్పించండి



**కోవూరు, మే 21 ప్రభాతవార్త :** ఎన్నో దశాబ్దాలుగా ఉన్న పెద్ద పడుగుపాడు గ్రామానికి ఉన్న దారిని ఇటీవల రోడ్ల నిర్మాణం పనుల్లో మూసివేస్తున్నట్లు సమాచారం తెలుసుకున్న పెద్ద పడుగుపాడు గ్రామస్తులు పార్టీలకు అతీతంగా మంగళవారం స్థానిక పెద్ద పడుగుపాడు మినీ రహదారిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రస్తుతం రోడ్డు మూసివేస్తే కిలోమీటర్‌కు వెళ్లి రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి ఉందన్నారు. దీని వలన ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి వస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రస్తుతం రోడునడ నిర్మాణం చేపడుతున్న సంబంధిత శాఖ అధికారులు మా బాధలు పరిశీలించి పడుగుపాడు గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా వారు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం ఆ ప్రాంతానికి డీఈ అనిల్‌కుమార్ వచ్చి గ్రామస్తులకు నచ్చజెప్పేందుకు ప్రయత్నించారు. ఈ సందర్భంగా వారు డీఈతో వాదోపవదులకు దిగారు. ఎట్టి పరిస్థితుల్లో రోడ్డు మూసివేస్తే ఊరుకునేది లేదన్నారు. ఈ సందర్భంగా డీఈ అనిల్‌కుమార్ మాట్లాడుతూ మీరు చెప్పిన విషయాన్ని జిల్లా అధికారులతో మాట్లాడతామన్నారు. గ్రామస్తులు కూడా ఇకసారి జిల్లా కలెక్టర్‌ను కలిసి వారికి సమస్యలను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఎస్‌కే అహ్మద్, వివిధ పార్టీల నేతల డీసీఎన్ శ్రీనివాసులు, విన్నకోట రాధాకృష్ణ, బుజీర్, ఫిరోజ్, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు ఉన్నారు.

## నేడు సీతారామపురంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**సీతారామపురం మే 21 ప్రభాతవార్త :** ఉదయగిరి నుండి సీతారామపురం వస్తున్న 33 కెవి పీడర్‌లైన్ మరమ్మత్తుల కారణంగా ఉదయం 7 గంటల నుండి మధ్యహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ట్రాన్స్‌కో ఏఇ శ్రీహరి తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాల్సిందిగా ఆయన కోరారు.

## యుద్ధ ప్రాతిపదికన బస్టాండ్ పరిశుభ్రం




### వార్తకు స్పందన

**కోవూరు, మే 21 ప్రభాతవార్త :** కోవూరులోని బజార్ సెంటర్‌లో ఉన్న ఈ బస్ షెల్టర్ ప్రయాణికులకు ఉపయోగపడదా అనే శీర్షికన మంగళవారం ప్రచురితమైన కథనానికి ఈవోపీఆర్డీ నాగూర్‌వలి స్పందించారు. ఈ మేరకు యుద్ధ ప్రాతిపదికన పారిశుధ్య కార్మికులతో ఈ బస్‌షెల్టర్‌లో ఉన్న ముళ్లపొదలను తొలగించి ఈ ప్రాంతాన్ని బ్లీచింగ్ చల్లి పరిశుభ్రం చేసేలా చర్యలు తీసుకున్నారు. దీంతో ఆ ప్రాంత వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## గత ఉత్తర్వుల మేరకు కౌన్సిలింగ్ నిర్వహించాలంటూ వినతి



**నెల్లూరు,మే21 ప్రభాతవార్త-విద్య :** గతంలో విద్యాశాఖ కమిషనర్ ఇచ్చిన ఉత్తర్వుల మేరకు 2024-25 విద్యా సంవత్సరానికి కౌన్సిలింగ్ నిర్వహించాలని 1998 డిఎస్సీ ఎంటిఎస్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.రాఘవేంద్ర కోరారు.ఈ మేరకు వినతి పత్రాన్ని మంగళవారం నగరంలోని స్థానిక జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో విద్యాశాఖ అధికారి రామారావుకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తమ పాతికేళ్ల సుధీర్ఘ పోరాటం అనంతరం గత సంవత్సరం తమకు ఎంటిఎస్‌ఎస్‌జిటి ఉపాధ్యాయులుగా ఉద్యోగ నియాకమ ఉత్తర్వులు ఇవ్వటం జరిగిందన్నారు. అనంతరం కౌన్సిలింగ్ నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పోస్టింగ్‌లు ఇచ్చారన్నారు. అలాగే ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఏప్రిల్ 30నుండి తమను ఉద్యోగాలనుండి తోలగించారని, తిరిగి 2023-24 విద్యాసంవత్సరానికి గానూ ప్రభుత్వం తమకు రెన్యువల్ ఆర్డర్ ఇవ్వటం జరిగిందని, జూన్ 22వరకు విధులు కూడా నిర్వహించామన్నారు. తమకు మళ్లీ రీ కౌన్సిలింగ్ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఏ జిల్లాలో జరగని విధంగా జిల్లాలోని 46 మండళ్లాల్లో కనీసం రోడ్డు మార్గం కూడా సరిగ్గా లేని 22 మండళాల్లో తమకు విధులు కేటాయించటం జరిగిందన్నారు. తమకు వచ్చే వేతనం రవాణా ఖర్చులకుకూడా సరిపోవటం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. అయినా చింతించకుండా రెగ్యులర్ వాళ్లతో సమానంగా విదులు నిర్వహించామని ప్రస్తుతం నూతన సంవత్సరంలో పాత ఉత్తర్వుల మేరకు కౌన్సిలింగ్ నిర్వహించి తమకు న్యాయం చేయ్యాలన్నారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు డిఈఓను శాలువాలు కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంటిఎస్ ఉపాధ్యాయులు సయ్యద్ నయిముద్దీన్, సయ్యద్ ఫరూక్, శ్రీనివాసులు, బాలాజీ సింగ్, వేణు, రమణయ్య, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## కోవూరు నియోజకవర్గంలో ఓటుకు రాని వారు 55,369 మంది



**కోవూరు, మే 21 ప్రభాతవార్త :** ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు అనేది వజ్రాయుధంతో సమానం అటువంటి ఓటు హక్కును పూర్తిస్థాయిలో ఓటర్లు సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు. ఫలితంగా వేలాది మంది ఓటు హక్కును సద్వినియోగం చేసుకోకుండా నిర్లక్ష్యంగా ఉంటున్నారు. ప్రజలు ఒక పూటలో తినేసే కూరగాయలను ఏరి ఏరి కొంటారు.. అదే రాష్ట్రాన్ని ఐదేళ్ల పరిపాలించే నాయకుడిని ఎన్నుకునేందుకు ఎంత ఆలోచించాలో ఒకసారి తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఇటీవల కాలంలో కోవూరు నియోజకవర్గంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్ స్వీప్ కార్యక్రమం ద్వానా మొబైల్ వాహనాన్ని ఏర్పాటు చేసి గత ఎన్నికల్లో ఏయే ప్రాంతాల్లో తక్కువ ఓటింగ్ శాతం నమోదైందో ఆయా ప్రాంతాల్లో స్వీప్ బృందం సభ్యులు ఎలక్ట్రికల్ వాహనాల ద్వారా ప్రచారం కూడా చేయించారు. ఇంత ఎత్తున అధికారులు చొరవ తీసుకున్నా ప్రజల్లో మాత్రం ఇసుమంతైనా స్పందన లేదు. ఇందుకు కావల్సిన ప్రధాన కారణంపై ఎన్నికల కమిషన్ ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ముఖ్యంగా ప్రభుత్వ పథకాలకు, ఓటుకు లింకు పెట్టేలా ప్రభుత్వాలు తగు చొరవ తసీుకుంటే ఓటింగ్ శాతం ఘననీయంగా పెరిగే అవకాశం ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఈ దిశగా ఎలక్షన్ కమిషన్ కూడా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ఒక్క కోవూరు నియోజకవర్గంలోనే 55,369 మంది ఓటు వేయలేదంటే జిల్లాలోని మిగిలిన 6 నియోజకవర్గాలతో కలిసి 3,96,102 మంది ఓటు హక్కును వినియోగించుకోలేదు. దీనిపై జిల్ల అధికారులు కూడా దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## టీబీ వ్యాధి నివారణలో సమిష్టి కృషి అవసరం



**కోవూరు, మే 21 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో ప్రధానంగా టీబీ వ్యాధి పట్ల ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేలా ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు సమిష్టి కృషి చేయాల్సిన అవసరం ఉందని ఎయిడ్స్, కుష్టు, టీబీ నివారణ అధికారి ఎస్‌కే ఖాదర్‌వలి అన్నారు. కోవూరు మండలం పాటూరు విలేజ్ హెల్త్ క్లినిక్ ప్రాంతంలో ఆరోగ్య సురక్ష-2 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం 60 సంవత్సరాలు దాటిన వారికి కూడా బీసీజీ వ్యాక్సినేషన్‌ను ప్రతి గురువారం వేస్తున్నామని, దీనిని వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ టీకా వలన వారిలో వ్యాధి నిరోధక శక్తి ఘననీయంగా పెరుగుతుందన్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఈ సీజన్‌లో వ్యాపించే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఆరోగ్య సురక్ష శిబిరంలో ఎక్కువగా కంటి విభాగంలో ఎక్కువ మంది రోగులు వస్తున్నారని, వారికి మరింత మెరుగైన సేవలు అందించడమే కాకుండా అర్హులైన వారికి శస్త్ర చికిత్సలు చేయించి కళ్లద్దాలు అందజేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఇర్ఫాన్, పి. నాగరాజు, పీహెచ్‌ఎన్ ఇలియాజ్, చంద్రకిరణ్, ఆశాలు, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

## ఫ్యూస్ ఆఫ్ కాల్‌ని వినియోగించండి



**నెల్లూరు, మే 21, ప్రభాతవార్త - వైద్యం :** నెల్లూరు టౌన్ డివిజన్‌లోని అన్ని ప్రాంతాలలో ఫ్యూజ్ ఆఫ్ కాల్ సెంటర్‌లో ఉన్నాయని విద్యుత్ శాఖ జిల్లా సూపరింటటెండెంట్ ఇంజనీరు విజయం తెలిపారు. మంగళవారం నగరంలోని విద్యుత్ భవన్‌లో నెల్లూరు టౌన్ డివిజన్ అధికారులతో జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ వి. వవిజయన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఛాంబర్‌లో రివ్యూ సమావేశం విజయన్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు టౌన్ డివిజన్ నందు అన్ని సెక్షన్స్‌కు సబ్ స్టేషన్స్‌లో ఫ్యూజ్ ఆఫ్ కాల్ సెంటర్స్ ఉన్నాయని విద్యుత్ అంతరాయాలు ఏవైనా జరిగితే ఫ్యూజ్ ఆఫ్ కాల్ సెంటర్‌కు ఫోన్ చేయాలని లేదా 1912 టోల్ ఫ్రీ నెంబర్‌కు కానీ, 9133331912 వాట్సాప్ నెంబర్‌కు కానీ, మీ కరెంట్ బిల్లులో క్రింద భాగాన మీ ఏరియాకు సంబంధించిన ఏఈ నెంబర్ ఉంటుంది ఏఈ నెంబర్ కైనా ఫోన్ చేయవచ్చుని తెలిపారు. ట్రాన్స్‌ఫర్మర్స్ దగ్గర సంబంధిత ఫ్యూజ్ ఆఫ్ కాల్ నెంబర్‌లను పెద్ద అక్షరాలతో వవెంటనే రాయించవల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. టౌన్ డివిజన్‌లోని 12 సెక్షన్స్ నందు సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్స్ వారి పరిధిలోని ట్రాన్స్ఫార్మర్స్‌లను వెంటనే మెయింటనెన్స్ చేపించాలని తెలిపారు. అంటే ఎర్తింగ్ కరెక్ట్‌గా ఉందో లేదో చెక్ చేయాలని, ఓవర్ లోడ్ కాకుండా లోడ్ బ్యాలెన్సింగ్ చేయాలని, ఫ్యూజ్‌లు కరెక్ట్‌గా ఉన్నాయో లేదా చెక్ చేయాలని, ఓవర్ లోడ్ కాకుండా లోడ్ బ్యాలెన్సింగ్ చేయాలని, ఫ్యూజ్‌లు కరెక్ట్‌గా ఉన్నాయో లేదో చెక్ చేయాలని, మెయింటనెన్స్ వల్ల వినియోగదారునికి అంతరాయరహిత విద్యుత్‌ను అందించవచ్చని తెలిపారు. ఓవర్ లోడ్ ఫీడర్స్ ఉంటే వెంటనే గుర్తించి బైఫర్‌కేషన్ చేయాలని తద్వారా వినియోగదారునికి మెరుగైన విద్యుత్‌ను అందించవచ్చని, కండక్టర్ కూడా దెబ్బతినకుండా ఎక్కువకాలం వినియోగంలో ఉంటుందని తెలియజేసారు. నెల్లూరు టౌన్‌లో సిమెంట్ రోడ్డు వల్ల రోడ్డు ఎత్తు పెరిగి ట్రాన్స్ఫార్మర్స్ దిమ్మెలు తక్కువ ఎత్తులో ఉన్నట్లు ఉన్నవి. అందువల్ల ప్రతి సెక్షన్ ఆఫీసర్ వారి పరిధిలో తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫార్మర్స్ దిమ్మెలను గుర్తించి యుద్ధప్రాతిపదికన ఎస్టిమేట్స్ వేసి పంపాలని తెలిపారు. విద్యుత్ లైన్స్‌కు దగ్గరలో ఫ్లెక్సీలు కట్టినందువల్ల గాలికి అవి తెగి లైన్స్ మీద పడి తీవ్ర అంతరాయాలు ఏర్పడుతున్నాయని అందువల్ల ఫ్లెక్సీలు విద్యుత్ లైన్స్‌కు దూరంగా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. విద్యుత్ పోల్స్‌కు అనుమతి లేని కేబుల్ వైర్స్, ఇంటర్నెట్ వైర్స్‌కు చాలా చోట్ల ఉన్నాయని వాటిని తొలగించాలని తెలిపారు. ప్రతి ఒక్క సర్వీసు బిల్లింగ్ ఐఆర్‌డిఏ స్కానింగ్ ద్వారా బిల్లింగ్ జరగాలని అలా బిల్లింగ్ జరిగితే ఖచ్చితమైన రీడింగ్‌తో బిల్లు ఇవ్వచ్చని తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు ప్రతి ఒక్కరు విద్యుత్ మీటర్‌ను బయట బిగించుకోవాల్సిందిగా కోరుచున్నాను. బిల్లింగ్ స్కానింగ్ చేసి మీకు బిల్లు ఇచ్చినచో ఖచ్చితమైన రీడింగ్ జరిగి మీరు కాల్చుకున్న యూనిట్స్ కే బిల్లు ఇవ్వలేదు. కావున ప్రతి ఒక్కరు మీటర్‌ను బయట బిగించుకోవాల్సిందిగా కోరుచున్నానని తెలిపారు. సంస్థకు రావాల్సిన రెవెన్యూ వసూళ్లు తగ్గాయని 100 శాతం వసూళ్లు చేయని అధికారులకు మెమోలు జారిచేయాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా పనిచేయాలని మీరు బాగా పనిచేస్తే వినియోగదారుని దగ్గర మంచి పేరు వస్తుందని తెలిపారు. వినియోగదారులు తమ విద్యుత్ బిల్లులను మీరే స్వయంగా రెవెన్యూ కార్యాలయంలో కానీ డిజిటల్ పేమెంట్ (ఎస్పిడిసిఎల్ యాప్, ఫోన్ పే, గూడుల్ పే, నెట్ బ్యాంకింగ్) ద్వారా కానీ చెల్లించాలని మీరు మా ఉద్యోగస్తుల దగ్గర డబ్బులు ఇవ్వకూడదని తెలిపారు. ఈ రివ్యూ మీటింగ్‌లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టౌన్ ఏ. సోమశేఖర్ ఒరెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ మన్నెపల్లి శ్రీధర్, మదు సూధన్ రెడ్డి, కిరణ్ కుమార్, అసిస్టెంట్ ఇంజనీర్స్ లక్ష్మీ బాయ్, చిన్నయ్య, లక్ష్మీ నారాయణ, విజయ్, కృష్ణవేణి, సుకుమార్, గోపి, అసిస్టెంట్ ఇంజనీర్ కమర్సియల్ సెక్షన్ ప్రణీత, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ శ్రీలత, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ శ్రీధర్ రాజు, జూనియర్ ఇంజనీర్స్ పాల్గొన్నారు.

## సహస్త్రదీపాలంకరణ మండపంలో శ్రీవారికి ఊంజల్ సేవ





**పెంచలకోన(రాపూరు).మే21ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు మంగళవారం సాయంత్రం స్వామి వారికి ఊంజల్ సేవ నిర్వహించారు. ఉదయం 11.30కి స్వామివారి ఉత్సవ మూర్తులకు పాలు,పెరుగు ,నెయ్యి, తేనే. పంచదారలత పంచామృతాభిషేకం ,వసుపు ,కుంకుమ, చందనం,పలు రకాలైన పండ్ల రసాలు,సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేకంగా స్నపన తిరుమంజనం(అభిషేకం),నిర్వహించారు. సాయంత్రం స్వామి,అమ్మవార్ల ఉత్సవమూర్తులను తిరుచ్చిపై వుంచి తిరుచ్చి ఉత్సవం నిర్వహించిన అనంతరం స్వామి,అమ్మవార్లను సహస్ర దీపాలకరణ మండపంలోని ఊయలపై వుంచి సహస్ర దీపాలంకరణ సేవ, ఊంజల్‌సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి ఊంజల్ సేవ,సహస్రదీపాలంకరణసేవలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప కమిషనర్ కె. విజయ సాగర్ బాబు,దేవస్థానం ఎఇ వినోద్, చెంగాళమ్మ దేవస్థానం ఎసి దబ్బుగుంట వెంకటేశ్వర్లు,ఆలయ సీనియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ, నరసింహ, ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి,వినోద్ స్వామి, నాగరాజ స్వామి తదితరులున్నారు.

